# మినీ కథ

మరో

## సాక్రిఫైస్

ఆ రోజు ఆదివారం. ఎప్పుడూ ఆఫీసుపని తొందరలో మునిగిపోయే నాలాంటి జీవులకు అదే ఆటవిడుపు రోజు! బారెడు పొద్దెక్కేదాకా నిద్రపోయి సాఫీగా లేచి కాలకృత్యాలు తీర్చుకుని తాపీగా పడక కుర్చీలో కూర్చుని న్యూస్‌పేపర్ చదువుతూ వేడికాఫీ సిప్‌చేస్తున్నా. అంతో ఇంతో కూనిరాగం తీస్తున్నా! అంతలో హఠాత్తుగా సుడిగాలిలా ఆకాశంలోంచి తోకతెగిన చుక్కలా ఊడిపడ్డాడు అవతారం!

'నమస్కారం సార్' వస్తూనే ఓబాణం విసిరాడు. "హలో! అవతారం! ఎప్పుడు వచ్చావ్ ఊర్నుంచి! ఏమిటి కథా కమామీషు! అంత అర్జంటుగా సెలవుపెట్టావేమిటి?" నేను ప్రశ్నల వర్షం కురిపించా! అవతారం నేనూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నాం! అతడు వారంరోజులు సెలవు పెట్టి వెళ్ళాడని తెలిసింది. కారణమేమిటో తెలియలేదు. నా ప్రశ్నల వర్షంనుంచి తేరుకుని, దీనముఖంతో, మాసిపోయిన గడ్డంతో, ఒద్దకులాల్చీ, ఒద్దకుషరాయితో జనపాల జుట్టుతోవున్న అవతారం లేని నవ్వు తెచ్చుకుంటూ.



"ఆగండి సార్! ఆగండి! ఆకథ, అదే నాకథ చెప్పటానికేగా ఇక్కడకువచ్చాను" అంటూ తన విషయం చెప్పటం ప్రారంభించాడు. అంతలో నా అర్ధాంగి కాఫీపట్టుకుని అవతారానికి అందించింది. అవతారం దాన్ని ఆస్వాదిస్తూ "మా బాబయ్యకు ఒంట్లో బాగుండలేదని హార్ట్ఎటాక్ వచ్చిందని టెలిగ్రామ్ వచ్చింది సార్! వెంటనే సెలవుపెట్టి పెట్టేబేడాతో హైదరాబాద్ ప్రయాణం అయ్యా! స్టేషన్లో దిగి ఆటోలోనే మా బాబయ్యను చేర్పించిన హాస్పిటల్‌కు చేరా. ఆ హాస్పిటల్‌లో ఒక రెసెప్షనిస్ట్ లేడీ వుంది. మా బాబయ్య పేరు చెప్పి ఏరూంలో వున్నారో ఎంక్వయిరీ చేసి అక్కడకు వెళ్ళా. ఆయన బెడ్‌మీద పడుకొని వున్నాడు. నన్ను చూసి చిరునవ్వుతో ఆహ్వానించాడు. "మరేం ఫరవా లేదు! గండం గడిచింది అన్నాడు. ఒక వారం రోజుల్లో నన్ను డిశ్చార్జి చేసేస్తారు" అని అంటూంటే నర్సువచ్చి "ఆట్టేమాట్లాడవద్దు", అనటంతో ఆపేశాడు మాటల్ని మా బాబాయి. ప్రక్కనేవున్న మాపిన్ని

## మజ్నూ — మినీ కథ

నన్ను ఈవారం రోజులు అక్కడే వుండమని ముందే చెప్పేసింది. మా బాబయ్యకు సంతానంలేదు. నన్నే అభిమాన పుత్రుడిగా చూసుకుంటున్నారు. నేను 'సరే' అన్నాను.

ఆ వారం రోజులు కాఫీ టిఫిన్లు, భోజనం తెస్తూవుండటం మాపిన్నికి సహాయంగా వుండటం సరిపోయింది. అనుకుంటూంటే ఫోన్ చేస్తూ వుండేవాణ్ని. మాబాబాయిని చూట్టానికి బంధువులూ, స్నేహితులూ ఎవరో ఒకరు వస్తూవుండేవారు. నేను ఖాళీ సమయంలో న్యూస్ పేపర్లు, మాగ్‌జైన్స్ తిరగేస్తూ ఆ రెసిప్షనిస్ట్ దగ్గర కాలక్షేపం చేస్తూండేవాణ్ని." అలాగే కథ సవ్యంగా నడిస్తే బాగానే వుండేది! కాఫీ త్రాగటం పూర్తిచేసి అవతారం అర్ధనిమీలిత నేత్రాలతో మరో లోకంలోకి చూస్తున్న వాడిలా ఆగాడు.

"తరువాత ఏం జరిగింది" అన్నాను కుతూహలం పట్టలేక.

"లౌ ఎట్ ఫస్ట్ సైట్" అని వూరికే అన్నారా పెద్దలు! ఆ రెసెప్షనిస్ట్ మంచి మాటకారి! కోలమొహం! కోటేరులాంటి ముక్కు! విశాలమైన కళ్ళు! చెవులకు బంగారు రింగులు! మెడలో లాకెట్ గొలుసు! లోనెక్ జాకెట్‌లో అందం వద్దన్నా తన్నుకు బయటకు వస్తోంది! ఆమె ఏచీర కడ్తుందో అదేరంగు గాజులు, బొట్టు, రింగ్, కాలిజోళ్ళు, చేతిరుమాలు, వాచీస్ట్రాప్, సినిమాస్టార్ ఆమెముందు దిగదిడుపనిపించింది! ఆమె నవ్వుతూ వుంటే రెండు బుగ్గలపై సొట్టలు ఆమె అందాన్ని ఇనుమడింపచేసేవి! ఏమి అందం! తీర్చిన మల్లెమొగ్గల్లా పలువరుస! ఈ జన్మ ఎందుకు ఈమెను వివాహమాడక పోతే అనిపించింది. వెంటనే అమ్మాయిని సంభాషణలోకి దింపాను!

అవతారం వూహాలోకంలోకి వెళ్ళిపోయాడు. అసలు అవతారానికి ఇప్పటికే ముప్పైఆరేళ్ళు! మా ఆఫీసులోకి ఎవరైనా పెళ్ళికూతుళ్ళ తండ్రులు వస్తే నలభైఏళ్ళ లోపు ముదురు బెండకాయ పెండ్లికొడుకొకడున్నాడని చెప్తూండేవాళ్ళం! అవతారం పెదవులు కలపటం మొదలెట్టాడు.

'మీ పేరేమిటి?' నన్నేమో అనుకున్నా! కాదు! అవతారమే సమాధానం చెపుతున్నాడు.

'రేఖ.' 'ఎంత బాగుంది పేరు!' ఏమి మాట్లాడాలో తోచలేదు. ఆ తర్వాత అన్ని విషయాలు కనుక్కున్నా! మాపిన్నితో, బాబాయితో నా వివాహ విషయం చెప్పేద్దామనుకున్నా! అంతకుముందు ఓయాభై సంబంధాలైనా చూశాడు అవతారం. పిల్ల నచ్చితే కట్నం నచ్చలేదని! పిల్లేవొకప్పుడు నచ్చలేదని! పొట్టిగావుంటే పొడుగ్గాలేదని, పొడుగ్గావుంటే సమాన ఎత్తులేదని, పిల్లా కట్నం నచ్చితే జాతకం కుదరలేదని, అన్నీ నచ్చితే పిల్ల వుద్యోగం చెయ్యాలని, ఉద్యోగం చేస్తున్న అందమైన పిల్ల దొరికితే ఆవిడ పనిచేసే డిపార్ట్‌మెంటు మంచిదికాదని ఇలా నానారకాల ఇబ్బందులతో అవతారం వివాహం మాటిమాటికి వాయిదా పడ్డం నాకు తెలుసు! ఇంక ఈ జన్మకి అవతారానికి పెళ్ళియోగం లేదని మామిత్రులు అంటూవుండేవారు. ఇలాంటి ప్రచారం సంఘంలో సుస్థిరంగా ఏర్పడిన శుభసందర్భంలో ఇలాంటి పరిణామం రావటం నాకు సంతోషం కలిగించింది.

"ఏమిటీ! నా గురించేనా ఆలోచిస్తున్నారు!" నా పరిస్థితిని గమనించే ప్రశ్నించాడు అవతారం! "ఈ ముదురు బెండకాయకు పెళ్ళేమిటనేకదూ!" "తర్వాత జరిగిన సంగతి చెప్పవోయ్"

"ఆ అమ్మాయికి కూల్ డ్రింక్స్ తెప్పించా! ఐస్ క్రీమ్ పెట్టించా! ఆమె నేవేసిన జోక్స్‌కి కిలకిలా నవ్వుతూంటే ఆ రెండు బుగ్గల సొట్టల్ని చూస్తూ అలా జీవితాంతం వుండిపోతే ఎంత బాగుండిపోతుందీ అని అనుకున్నా! మళ్ళీ నా లీవ్ ఎక్స్టెండ్ చేయాలనుకున్నా! ఆ అమ్మాయి ఎడ్రస్ తీసుకున్నా! సరాసరి వాళ్ళింటికి వెళ్ళి నా ప్రేమ విషయం తెలిపి, ఆ అమ్మాయిని హఠాత్తుగా ఆనందడోలికల్లో ఊగిద్దామని అనుకున్నా!" అవతారం కాసేపు ఆగి కళ్ళు తెరిచాడు. నావేపు జాలిగా చూశాడు. మళ్ళీ మొదలెట్టాడు.

"ఆ రోజు మా బాబాయిని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేస్తున్నారు. రాత్రి ఎనిమిదయింది. ఆటోకోసం బయటకువచ్చా! అప్పుడే ఆ రిసెప్షనిస్ట్ అదే నా ప్రేయసి! బయటకు వస్తోంది! ఆమె రెండు చంకల క్రింద క్రచెస్! మా బాబయ్యను ఎలా ఇంటికి చేర్పించానో! ఇలా ఇంటికి వచ్చి పడ్డా...!

## వడ్డేపల్లి పదాలు



ప్రకటించిన 'లిస్టు'ల్లో
లేకుండే తమ నామం,
పెద్దలు పెద్దేస్తారిక
పోట్టీకే ఎగనామం!
ఎవరేవిధి గెంటినసూ
ఎసగదు ప్రజాక్షేమం!

*

'ప్రైవేట్ ప్రాక్టీసు రద్దు'
ప్రభుత్వపు పిడిగుద్దు!
ఈదెబ్బతో డాక్టర్ల
పేషెంట్లపడం కద్దు!
పైపై భత్యాలేగా
ప్రతి ఉద్యోగికి ముద్దు!